“నా ఉమ్మత్ మొత్తం (అల్లాహ్ చేత) క్షమించబడుతుంది; ఎవరైతే బహిరంగంగా పాపకార్యాలకు పాల్బడతారో వారు తప్ప

అబూ హురైరహ్ రజియల్లాహు అన్హు ఉల్లేఖనం : “రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా పలుకగా నేను విన్నాను: “నా ఉమ్మత్ మొత్తం (అల్లాహ్ చేత) క్షమించబడుతుంది; ఎవరైతే బహిరంగంగా పాపకార్యాలకు పాల్బడతారో వారు తప్ప. బహిరంగంగా పాపకార్యాలకు పాల్బడుటలో ఇది కూడా ఒక రకం – అందులో ఒకడు రాత్రివేళ పాపకార్యానికి ఒడిగడతాడు; ఉదయానికి అల్లాహ్ అతని పాపకార్యాన్ని (లోకులనుండి) కప్పివేస్తాడు; కానీ అతడు: “ఓ ఫలానా! ఓ ఫలానా! (నీకు తెలుసా) నేను రాత్రి ఇలా ఇలా చేసాను” అంటాడు (అలా అని దానిని బహిరంగ పరుస్తాడు). రాత్రి అతడు అల్లాహ్ యొక్క పరదా మాటున గడిపినప్పటికీ, ఉదయం అతడు తనంతట తానే ఆ పరదాను తొలగిస్తాడు.” [దృఢమైనది] [ముత్తఫిఖ్ అలైహి]

ఈ హదీసులో ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఈ విధంగా విశదపరుస్తున్నారు: పాప కార్యాలకు పాల్బడిన ఒక ముస్లిం కొరకు అల్లాహ్ చేత అతని పాపములు క్షమించబడుటకు, అతనికి అల్లాహ్ చేత క్షమాభిక్ష ప్రసాదించబడుటకు అవకాశం ఉన్నది; కేవలం చేసిన పాపాన్ని గర్వంగా, డంబాలు పలుకుతూ, మూఢంగా జనుల ముందు బయల్పరిచే వాడు తప్ప. అటువంటి వాడు క్షమాభిక్షకు పాత్రుడు కాడు; ఎందుకంటే రాత్రివేళ అతడు పాపకార్యానికి ఒడిగడతాడు, అపుడు అల్లాహ్ అతడి పాపాన్ని (లోకుల నుండి) కప్పివేసి ఉంచినప్పటికీ; ఉదయం అతడు తాను క్రితం రాత్రి ఇలా ఇలా చేసాను అని చెబుతాడు. రాత్రి అతడు తన ప్రభువు పరదా మాటున గడుపుతాడు, కానీ ఉదయం అతడు స్వయంగా ఆ పరదాను తొలగించి తనను తాను బహిరంగ పరుచుకుంటాడు.

https://sunnah.global/hadeeth/te/show/3756